RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 25 బుధవారం సంపుటి : 28 సంచిక : 229




2లో

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

# క్రీడలు భవిష్యత్తుకు పునాది




### - నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 24): క్రీడలు భవిష్యత్తుకు పునాది అని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోమంగళవారం స్టేట్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను కందుల పాల్గొని ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలలో మార్కాపురం నియోజకవర్గంలోని అండర్ 14, అండర్ 17 బాల బాలికల విభాగంలో పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా శాసన సభ్యులు కందుల మాట్లాడుతూ క్రీడల్లో బాగా రాణించిన బాల బాలికలు చదువుల్లో కూడా ముందు ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా బాల బాలికలకు శుభాశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు బి రాందాస్ నాయక్, శ్రీనివాసులు, పిడి లు జాహ్నవి ప్రియ, బాబురావు,వెంకటస్వామి, ఉమాదేవి, టీచర్స్, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 24): మండల కేంద్రం పెద్ద దోర్నాలలోని ప్రభుత్వ వైద్యశాలను మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట నాగ త్రివినాద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత వారం దోర్నాల పర్యటనలో భాగంగా వైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తస్లీమ్ అన్సారియా వైద్యశాలను పరిశీలించడం జరిగింది. ఆ సమయంలో వైద్యశాలలో ఉన్నటువంటి కొన్ని లోపాలను, ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది అందులో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్ కలెక్టర్ తనిఖీ చేసినట్లుగా ఆయన చెప్పారు. నాలుగైదు రోజులలో వైద్యశాల పరిసరాలు పరిశుభ్రంగా తయారు చేయాలని అందుకొరకు ఎంపీడీవో, వైద్యశాల సూపరింటెండెంట్ ఇరువురు బాధ్యత తీసుకొని కార్యక్రమాన్ని పూర్తి చేయాలని వారిని ఆదేశించారు. అదేవిధంగా వైద్యశాలలో మంచినీటి వసతి ఇబ్బందిగా ఉన్నందున ఆయన ఆ విషయంపై పరిశీలన జరపటం జరిగింది. ఈ పరిశీలనలో సబ్ కలెక్టర్ వెంట ఎంపీడీవో నాసర్ రెడ్డి ,వైద్యశాల సూపరింటెండెంట్ మహేశ్వరి తదితరులు ఉన్నారు.

# పారదర్శకంగా మహిళా పోలీసుల బదిలీలు



### - ఎస్పీ ఏఆర్ దామోదర్

అగ్ని న్యూస్, ఒంగోలు (సెప్టెంబర్ 24): ప్రభుత్వ మార్గదర్శకాలు, నిబంధనలను అనుసరించి జిల్లా లోని గ్రామ,వార్డ్ సచివాలయాల మహిళా పోలీసులకు మంగళవారం జిల్లా పోలీస్ కల్యాణ మండపంలో జిల్లా ఎస్పీ దామోదర్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. దివ్యాంగులు, మ్యూచువల్ అంగీకారం, స్పౌజ్, వైద్యపరమైన సమస్యలు, ఇతర కేటగిరిల్లో బదిలీ కొరకు వచ్చిన దరఖాస్తులపై 51 మహిళా పోలీసులకు ఎస్పీ కౌన్సిలింగ్ పక్రియ ముందుగా వివరించి, వారి వారి నేటివ్ ప్లేస్ లో కాకుండా ఇతర సచివాలయాల్లో ఉన్న ఖాళీలను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేసి ర్యాంక్, ఖాళీల ప్రకారం వారు కోరుకున్న చోటుకి బదిలీ చేయడం జరిగింది. వారిలో కొంత మంది యధావిధి స్థానాల్లో కొనసాగడానికి అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామ,వార్డ్ సచివాలయాల పరిధిలో నేర నియంత్రణ, మహిళలు,పిల్లలు,వృద్ధుల భద్రతలో తమ వంతు కృషి చెయ్యాలని, వారి పరిధిలో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యక్రమాలు, శాంతి భద్రతల సమస్యలు, బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ మొదలైన వాటిపై నిఘాపెట్టి సమాచారం ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని, స్కూల్స్, కళాశాల విద్యార్థినిలకు గుడ్ టచ్, బాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, గంజాయి లాంటి డ్రగ్స్ వలన కలిగే అనర్థాల గురించి, ప్రజలకు ఫేక్ లోన్ యాప్స్, ఇన్వెస్ట్ మెంట్ లోన్ ఫ్రాడ్స్, ఓటీపీ మోసాలు ,ఇతర సైబర్ నేరాలపై గురించి అవగాహన కల్పించాలని, పోలీసులకు వారి వంతు సహాయ సహకారాలు అందిచాలని సూచించారు. విధి నిర్వహణలో శాఖాపరమైన సహకారం అందించడానికి తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని, ఈ నెల 28న ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని మహిళా పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. గ్రామ,వార్డు మహిళా పోలీసులు బదిలీల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా జరగడం, ఖాళీల 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
25 బుధవారం , సెప్టెంబర్ 2024

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్, ఒంగోలు (సెప్టెంబర్ 24): ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల మంగళవారం ఉదయం నుండి పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ఒంగోలు నగరంలోని ప్రకాశం భవన్ నందు జిల్లా కలెక్టర్ తో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా అధ్యక్షులు బాలాజీ తో కలిసి పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ నందు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో, అనంతరం ఒంగోలు మండలం వలేటి వారిపాలెం గ్రామం నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పారదర్శకంగా మహిళా పోలీసుల బదిలీలు

**మొదటి పేజి తరువాయి**

ఆధారంగా కోరుకున్న సచివాలయానికి పోస్టింగ్స్ రావడంతో గ్రామ,వార్డు మహిళా పోలీసులు జిల్లా ఎస్పీ కి ఆనందంతో వారి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఓ యం.సులోచన,ఏఏఓ ఉష్మాన్ బాషా, ఏ సూపరింటెండెంట్ డి.శైలజ, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామిరెడ్డి,డిపిఓ సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని దర్శించుకున్న ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం (సెప్టెంబర్ 24): త్రిపురాంతకం లోని శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి ఆలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు  మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం అక్టోబర్ 3 నుండి జరగబోయే దసరా నవరాత్రుల ఉత్సవ ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి, టిడిపి నాయకులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి శ్రీ సాధన సంస్థలు లక్ష రూపాయల వితరణ



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 24): ఇటీవల విజయవాడలో సంభవించిన వరదలు, వాటి నష్ట నివారణకు ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు ఊతంగా మార్కాపురం పట్టణానికి చెందిన శ్రీ సాధన విద్యా సంస్థలు ఒక లక్ష రూపాయలు వితరణను శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి సమర్పించాయి. డైరెక్టర్లు సిబ్బంది ఒక రోజు వేతనం కేటాయించగా ఔత్సాహికులైన విద్యార్థులు చేసిన సహాయంతో కలిపి లక్ష రూపాయలను డిడి తీసి కందుల నారాయణరెడ్డి కి మంగళవారం ఉదయం ఆయన కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో శ్రీ సాధన విద్యా సంస్థల డైరెక్టర్ జి.ఎల్ రమేష్ బాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తుపాకుల కృష్ణారెడ్డి లు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డు వివాదం పై జనసేన ప్రాయశ్చిత్త దీక్ష



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 24) : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి  పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు మార్కాపురం జనసేన నాయకుల ప్రాయశ్చిత్త దీక్ష మంగళవారం మార్కాపురం పట్టణం లో నిర్వహించారు.కోట్లాది మంది కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే తిరుమల శ్రీవారి దేవస్థానంలో మహా ప్రసాదం లడ్డూ తయారీలో గత వైసీపీ ప్రభుత్వం జంతు కొవ్వు, చేప నూనె, కల్తీ నెయ్యి కలపడంకు నిరసనగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు దిగారు. దీక్ష కు మద్దతుగా మార్కాపురం పట్టణం నందు శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాలలో జనసేన నాయకులు దీక్షా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్, సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, ఆవుల వెంకట్, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మి రాజ్యం, పూజా లక్ష్మి, బొందిలి బాలమ్మ, జనసేన నాయకులు దుగ్గి రామిరెడ్డి, ఐతా సుబ్బిశెట్టి, కేసీ.ప్రసాద్, బెల్లంకొండ రామకృష్ణ, మట్టం శ్రీనివాసులు, పిచ్చయ్య, శివ సింగ్, ఫణి, అనిల్ సింగ్, చలపతి, శ్రీనివాసులు, శివ క్రిష్ణ, రాంబాబు, ఆంజనేయులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## మంత్రి నారా లోకేష్ ను కలిసిన బిజెపి నాయకులు పివి కృష్ణారావు



అగ్ని న్యూస్, మార్కాపురం: విజయవాడ లోని మంత్రి నారా లోకేష్ నివాసం నందు భారతీయ జనతా పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు మంత్రి నారా లోకేష్ ను కలిసి నియోజకవర్గం లోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ మార్కాపురం మెడికల్ కాలేజీ త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా పశ్చిమ ప్రకాశానికి వెన్నెముకైన వెలుగొండ ప్రాజెక్టు పనులను పూర్తి చేసి తాగునీటికి, సాగునీటికి ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించాలని నారా లోకేష్ ను కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి వెలుగొండ ప్రాజెక్ట్, మెడికల్ కాలేజీని త్వరలోనే పనులు పూర్తి చేసి అందిస్తామని, జిల్లా విషయమైతే హామీలో భాగమే కాబట్టి మార్కాపురం జిల్లా కేంద్రంగా త్వరలోనే ప్రకటిస్తామని నారా లోకేష్ తెలిపారని కృష్ణారావు అన్నారు. పశ్చిమ ప్రాంతంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

## 20 సూత్రాల పథకం కమిటీ చైర్మన్ లంకా దినకర్ ను కలిసిన శాసనాల



అగ్ని న్యూస్,విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వ 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ గా లంకా దినకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా విజయవాడ లోని ఆయన నివాసంలో దినకర్ ను, రాష్ట్ర టిడిపి పరిశీలకులు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనాల మాట్లాడుతూ తనకు చిరకాల మిత్రులు లంకా దినకర్ కి కీలకమైన నామినేటెడ్ పదవి రావడం హర్షణీయమని అన్నారు.ప్రకాశం జిల్లాలో నాడు టిడిపి ఆవిర్భావ సమయంలో దినకర్ తండ్రి బోస్ పోషించిన పాత్ర కీలకమని గుర్తు చేశారు.దినకర్ కుటుంబ సభ్యులతో గత నాలుగు దశాబ్దాలకు పైగా నాకు సంబంధాలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.

## కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ




అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 24) : స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మానవజాతి మనుగడకు పెను ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ వలన కలిగే అనర్ధాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కాలేజీ ఆవరణలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్లాస్టిక్ వస్తువులు సేకరించి, దగ్గర్లోని పంచాయతీ కార్యాలయానికి అప్పచెప్పారు.స్వచ్ఛ క్లాస్ రూమ్, కాలేజీ క్యాంపస్, గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దటం, అలానే ప్రజల్లో ప్లాస్టిక్ వినియోగం గురించి అవగాహన కల్పించడం చేస్తామని తెలిపారు. కాలేజీ నుండి పెద్దారవీడు గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజల్లో స్వచ్ఛతాహి సేవ గురించి వివరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్ ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 34 వార్డులో ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 24): పట్టణంలోని 34 వార్డులో ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కందుల విఘ్నేష్ రెడ్డి , కందుల రోహిత్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ నారాయణ, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, 34 వ వార్డు కౌన్సిలర్ చిలకపాటి భవాని లింగమయ్య , మాజీ కౌన్సిలర్ చిన్న చెన్నయ్య, 34వ వార్డు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంద రోజుల కూటమి పాలనలో చేపట్టిన కార్యక్రమాలు వివరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మురారిపల్లి, కాశికుంట తండాలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (సెప్టెంబర్ 24): మండలంలోని మురారిపల్లి, కాశికుంట తండా గ్రామాలలోని రైతు సేవ కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రవ ం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి విశేషారెడ్డి , ఉద్యాన శాఖ అధికారి పి.ఆది రెడ్డి ఆయా గ్రామ రైతులతో కలిసి గ్రామాల్లో సాగు చేస్తున్న ప్రత్తి, మిరప కంది పొలాలను సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి. శేషారెడ్డి మాట్లాడుతూ ప్రత్తి పొలంలో తెల్ల దోమ,పచ్చ దోమ ఆశించటం జరిగిందని తెలియజేసి నివారణ చర్యలు తెలియజేశారు. అదే విధంగా ఉద్యాన శాఖ అధికారి పి.ఆది రెడ్డి మాట్లాడుతూ మిరప పంటలో (పై ముడత) ఉంది అని రైతులకి తెలియజేశారు. ముందస్తు చర్యల్లో భాగంగా మిరపను ఆశించు తెల్ల దోమ, పచ్చ దోమ నివారణకు పసుపు, బ్లూ జిగురు అట్టలను ఎకరాకి పది చొప్పున వాడవలనని తెలియజేశారు.అదేవిధంగా రైతులకి మిరపను ఆశించే తామర పురుగులు నల్లి ఆశిస్తే వచ్చే లక్షణాలను కూడా తెలియజేసినారు. నివారణకు పిప్రొనిల్ 0.2మీ. లీ లేదా అసిటమీప్రిడ్ 0.2 మీ.లీ ఒక లీటరు కు కలిపి పిచికారి చేయవలనని రైతులకు తెలియజేశారు. అలాగే ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న డ్రిప్పు, స్ప్రింక్లర్ పండ్ల తోటలు పెంపకం గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె .వి.శేషారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పి.ఆది రెడ్డి, ఏఈఓ యల్. మాల్యాద్రిరెడ్డి,సెరికల్చర్ టి. ఏ నిమ్మయ్య ,యం ఐ ఎ ఓ రామయ్య ఆయా గ్రామ విఏఏ దనేశ్వర్ నాయక్ ,స్వాతి భాయ్ గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ళు అరెస్టు



అగ్ని న్యూస్, రాచర్ల (సెప్టెంబర్ 24): మండలంలోని ఎడవల్లి గ్రామ సమీపంలో ఉన్న చెప్పుల ఫ్యాక్టరీ సమీపంలో పేకాట ఆడుతున్న ఏడు మందిని రాచర్ల పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 42,900 రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# పెట్టుబడి తగ్గించి ఆదాయం పెంచడమే లక్ష్యం





## - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 24):రైతుల పెట్టుబడి తగ్గించి, అధిక దిగుబడులు సాధించి, వారి యొక్క ఆదాయాన్ని పెంచడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం లక్ష్యమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి పొలం పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగానే మంగళవారం మండలంలోని నాయుడుపల్లి గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొనడం జరిగింది. ఆయన గ్రామంలోని తిరుమలరెడ్డి తిరుపతి రెడ్డి అనే రైతు యొక్క కంది పొలంను పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా రైతులకు పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా పంటలలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి, చీడ పీడల గురించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని వ్యవసాయ అధికారులకు ఆయన తెలిపారు. తదుపరి గ్రామ సచివాలయ ఆవరణలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతుల యొక్క ప్రగతికి కృషి చేయాలని సలహాలు ఇవ్వడం జరిగింది. అలానే ప్రతీ రైతు ఈ-పంట నమోదు చేపించుకోవాలని తెలిపారు. రైతులకు పెట్టుబడిని తగ్గించి అధిక దిగుబడులు సాధించే దిశగా పొలం పిలుస్తుంది కార్యక్రమం ఉండబోతుందని ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. ఖరీఫ్ సీజన్ లో ఈ-పంటలో నమోదు అయిన రైతులకు మాత్రమే వ్యవసాయ పథకాలు వర్తిస్తాయని, కావున ఇంకా ఎవరైనా పంట నమోదు చేపించుకొని వారు ఉంటే, వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి పంటలు నమోదు చేయించుకోవాలని సమావేశంలో ఆయన రైతులకు తెలిపారు. ఉద్యానవన శాఖ ఏ.పీ.యం.ఐ.పీ ద్వారా అందుతున్న వివిధ పండ్ల తోటలు, తుంపర సేద్య, నీటి బిందు (డ్రిప్) రాయితీ వివరాలను హెచ్.ఓ రమేష్ వివరించడం జరిగింది.పశుసంవర్ధక శాఖ ద్వారా అందుతున్న పథకాలు మినీ గోకులం, పశు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాల గురించి, గాలికుంటు టీకాల గురించి వీ.ఏ.యస్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల టీ.డీ.పి అధ్యక్షులు రామంజుల రెడ్డి నాయుడుపల్లి డీలర్ కందుల శ్రీనివాస రెడ్డి, నాయకులు వల్లపునేని చిన్న గాలెయ్య, తిరుమలరెడ్డి వెంకటరెడ్డి, వెంకటరాజు,గ్రామ సచివాలయ సిబ్బంది,గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



# ఆత్మ ఆరాధన తోనే ధర్మ స్థాపన సాధ్యం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(సెప్టెంబర్ 24):మూడు ఆత్మల వివరం మధ్యాత్మ ఆరాధనతోనే ధర్మ స్థాపన సాధ్యమని త్రైత సిద్ధాంతం ఇందూ జ్ఞాన వేదిక- ప్రబోధ సేవా సమితి కంభం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు నర్రా శ్రీనివాస రెడ్డి తెలిపారు. యర్రగొండపాలెం టౌన్, గురిజేపల్లి గ్రామాల్లో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కంభం కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత బగవద్గీత ప్రచారం చేయడం జరిగింది. త్రిమత ఏకైక గురువు,తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకొనుట వలన మధ్యాత్మ ఆరాధన తో ధర్మముల స్థాపన జరుగుతుందని అదే త్రైత సిద్ధాంతం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేగిరెడ్డి రామకృష్ణా రెడ్డి, బలరామం, కాకర్ల శ్రీనివాసులు, జి.తిరుపతయ్య, కోటయ్య, టి.తిరుపతయ్య, కె.లక్ష్మీ, కె.రామకృష్ణ, కె.శ్రీదేవి,సి హెచ్ కృష్ణవేణి, బి.సరస్వతీ, బి.నారాయణ, కె.లక్ష్మీ కుమారి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల




అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 24): మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో మంగళవారం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అందించారు.అనంతరం మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ప్రభుత్వం పెన్షన్ ను తొలి నెలలోనే 4 వేల రూపాయలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికది అని గత ప్రభుత్వం 3000 రూపాయలు పెన్షన్ చేస్తానని చెప్పి ఐదు సంవత్సరాల కాలం అందుకు తీసుకుందని అందుకే తెలుగుదేశం ప్రభుత్వం మంచి ప్రభుత్వం అన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం జరిగిందని, అంతేకాక పేదలకు ఐదు రూపాయలకే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ తిరిగి ప్రారంభించటం జరిగిందని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు.ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల విలువైన ఆస్తులకు భద్రత కల్పించారని,ప్రభుత్వ ఉద్యోగస్తులకు ప్రతినెల ఒకటో తేదీనే జీతాలు అందజేస్తూ వారి కళ్ళలో ఆనందం చూస్తున్నామని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు పరిపాలన అధికారి అబ్దుల్ ఖాదర్, ఏ పి ఓ జీవరత్నం, ఏపిఎం రమేష్ , పంచాయతీరాజ్ ఏఈ మోహన్ రాజా , టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, మొద్దు వెంకట్ రెడ్డి, ఉక్కుటూరి కాశయ్య, లక్ష్మణ్, ఓర్సు శ్రీనివాసులు, ఆవులయ్య, గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత వాడలో నీటి ఇక్కట్లు



**- రెండు నెలలుగా ముళ్ళపొదలలో దర్శనమిస్తున్న నీటి బోరు ప్యానెల్ బోర్డు**

**- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి**

అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 24): మండలంలోని ఉమ్మారెడ్డి పల్లె గ్రామంలో గల మాల పాలెం లో నీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పలుమార్లు పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవని మాల పాలెం ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. జల జీవన్ మిషన్ ఉమ్మారెడ్డి పల్లి గ్రామం లో అన్ని వాడలకు వేశారనీ మా దళిత వాడకు జలజీవన్ మిషన్ వర్తించదా అని పాలెం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు దగ్గరలో నీటి బోర్ ఉందికధ అని జలజీవన్ మిషన్ ద్వారా ఇంటిటికి కొళాయి ఎందుకు అని అన్నారని ప్రజలు వ్యక్తం చేశారు. దగ్గరలో పేరుకే బోరు ఉందని నీరు వచ్చే పరిస్థితి లేకుండా చిల్ల చెట్ల పొదల్లో ఇరుక్కొని పోయి దర్శనం ఇస్తుందని బోరురిపేర్ చేసే నాథుడే లేక నెలలు తరబడి అలానే చెట్లలో ఉందని మాల పాలెం ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారి పై చర్యలు తీసుకొని నీటి సమస్యను పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు జడ్ పి బాలికల పాఠశాల విద్యార్థులు





అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 24): జిల్లాలో ఈ నెల 24 న అండర్ 19 విభాగంలో ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ( ఈదర చింపా రెడ్డి) ఆధ్వర్యంలో సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేస్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.లక్ష్య, ఏ.నాగ భార్గవి రాష్ట్రా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ యం వి. శ్రీ దేవి, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను, పిడి. డోలా శ్యామలా దేవి ని అభినందించారు.

# కోమరోలు లో పొలం పిలుస్తోంది




అగ్ని న్యూస్,కొమరోలు (సెప్టెంబర్ 24) : మండలంలోని తాతిరెడ్డిపల్లి, రాజుపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గిద్దలూరు సహాయవ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ మాట్లాడుతూ అన్నదాతకు అండగా నిలిచి రైతులకు కావలసిన వ్యవసాయ, అనుబంధ శాఖల విషయాలు తెలియజేస్తూ రైతుల సమస్యలను అధిగమిస్తూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు, అధిక దిగుబడి సాధించే దిశగా రైతులకు సహకారం అందించేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. మండల వ్యవసాయాధికారి రాజశ్రీ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాలు చొప్పున వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు గ్రామాలను సందర్శించి పొలం బాట పంటల సాగు పై చర్చలు నిర్వహిస్తామని, రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక సమాచార పరిజ్ఞానాన్ని చేరవేయడం, వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై అవగాహన కల్పించడం, క్షేత్ర సమస్యలను తక్షణ పరిష్కారం సూచించడం,తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా రైతులను ప్రోత్సహించడం మొదలైనవి ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.రాజుపాలెం గ్రామంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్, సైంటిస్ట్ డా.రమేష్ వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు, శెనగలో కొత్తరకం విత్తనాల గురించి వివరించారు. అనంతరం వరిలో క్షేత్ర పరిశీలన చేసి రైతులకు సలహాలు సూచనలు అందించారు.ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ మాట్లాడుతూ ఉద్యాన, కూరగాయ పంటల విస్తీర్ణం పెంచడం, ఉద్యాన శాఖ ద్వారా అమలయ్యే పథకాలు, బిందు, తుంపర సేద్యం యొక్క ప్రాముఖ్యత, సబ్సిడీ వివరాలను రైతులకు తెలియజేశారు.గ్రామ పశుసంవర్ధక సహాయకులు పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ పశువులలో వచ్చు వివిధ రకాల వ్యాధులు, వాటి నివారణ చర్యలు, పశువులలో అధిక పాల ఉత్పత్తి, వ్యాధుల నిర్మూలన, టీకాలు మొదలైన వాటి గురించి వివరించారు. రైతులకు గడ్డి జొన్న విత్తనాలను 100 శాతం రాయితీపై అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖా సాంకేతిక సహాయకులు పాండురంగారెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు పి.శివరాములు, కె .హనుమంత రెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

RK అగ్ని న్యూస్ The Power Of Truth
25 బుధవారం, సెప్టెంబర్ 2024

# మండలం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 24): దోర్నాల మండలంలోని చిన్న దోర్నాల జమ్మి దోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది ముఖ్య ఉద్దేశ్యం, వ్యవసాయ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో టీడీపి, జనసేన నాయకులు, టిడిపి మండల కన్వీనర్.ఏరువా మల్లికార్జున్ రెడ్డి.బట్టు సుధాకర్ రెడ్డి, రావికింది సుబ్బ రత్నం, ఎస్కే మాబు, చంటి,జనసేన కన్వీనర్ మురళి,శేషాద్రి, రామిశెట్టి కృష్ణ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పెద్దారవీడులో పొలం పిలుస్తుంది



అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 24):మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దారవీడు, పుచ్చకాయలపల్లి రైతు సేవ కేంద్రం పరిధిలో గల రైతుల పొలాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి తో పాటుగా వెటర్నరీ డాక్టర్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాతావరణ సూచనలకు తగినట్లుగా తెగుళ్ల నివారణ చర్యలు ఎలా చే పట్టాలో తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం సీజన్లో తెగుళ్లు రావడం జరుగుతుంది అని వాటిల్లో ఎక్కువగా వేరు కుళ్ళు తెగులు, వడలు తెగులు, ఆల్టర్నేరీ ఆకుమచ్చ తెగులు , పక్షి కన్ను తెగులు వంటివి ఎక్కువగా సోకుతాయని వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్తింపు లక్షణాలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారీ కే. బుజ్జి బాయి పశుసంవర్ధక శాఖ డాక్టర్ బాలు నాయక్ , మండల టిడిపి మాజీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి,పెద్దారవీడు, పుచ్చకాయలపల్లి వ్యవసాయ సహాయకులు ఆదిలక్ష్మి ,లాలు నాయక్, వెటర్నరీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# ఉద్యోగ భద్రతా కల్పించాలని వినతి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 24):అక్టోబర్ ఒకటో తేది నుంచి నూతన మద్యం విధానం అమలు చేస్తామంటున్నారని కావున మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ సేల్స్ మెన్లు, సూపర్ వైజర్లు కోరారు. ఈ మేరకు యర్రగొండపాలెం, పుల్లలచెరువు,త్రిపురాంతకం మండలాలకు చెందిన సిబ్బంది వార్కాపురంలోని ఐఎంఎల్ డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఐఎంఎల్ డిపో మేనేజర్ రాధాకృష్ణకు వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా ప్రభుత్వ మద్యం దుకాణాల సేల్స్ మెన్ లు,సూపర్ వైజర్ల సంఘం నాయకులు గర్నెపూడి విలియం కేరి, రాములు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తాము ప్రభుత్వ వైన్ షాపులలో సేల్స్ మెన్లు,సూపర్ వైజర్లు గా పని చేస్తున్నామన్నారు. ఉద్యోగ భద్రత కోసం ఏపి ఎస్ సిఎల్ ఎండిని ఉద్యోగ భద్రత కోసం కలవగా మూడు రోజుల్లో ఏదో ఒక నిర్ణయం చెబుతా మన్నారు.కానీ ఎటువంటి పిలుపు లేదు. దీంతో తమలో అభద్రతా భావం పెరుగుతుందని వాపోయారు.తమకు ఏజన్సీల నుంచి పిఎఫ్, ఈఎస్ఐలు ఇప్పటికి కూడా బకాయిలు ఉన్నాయని తెలిపారు. జీవో నెంబర్ 357/2019 ద్వారా సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు నియమించడం జరిగిందన్నారు.ఈ జీవోలో మాకు 7,8లో ప్రతి సంవత్సరం కూడా బోనస్ ఇస్తామని తెలిపిన విషయం గుర్తు చేశారు. కానీ అవి మాకు అందలేదని వాపోయారు. వీటి మీద తగు విచారణ జరిపి ఇచ్చిన జీవో ప్రకారం అందరికి శ్రమ దోపిడి లేకుండా మా బకాయిలు చెల్లించాలని కోరారు.గత ప్రభుత్వంలో ఉన్న ఎండి తమ వ్యక్తిగత ప్రయోజనాల నిమిత్తం మమ్మిల్ని ఏపిసివోఎస్ లో కలపమని జీవో ఉన్నా కలపలేదని తెలిపారు. తమకు 35 సంవత్సరాలు వయస్సు దాటి పోవడంతో ప్రైవేటు కంపెనీలకు కూడా అర్హత లేకుండా పోయిందన్నారు.దీంతో తమ కుటుంబాలు బజారున పడే అవకాశం ఉందన్నారు.కాబట్టి మాకు వేరొక ఔట్ సోర్సింగ్ కార్పోరేషన్ లో ఎక్కడైనా ఉద్యోగం కల్పించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మద్యం దుకాణాల సేల్స్ మెన్లు,సూపర్ వైజర్ లు సురేష్,రమణారెడ్డి, కోటేశ్వరరావు,షేక్ మాబు హుస్సేన్,వెంకటేశ్వర్లు, రత్నం,అహరోన్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన అరవింద విద్యార్థులు



అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 24): స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆటల పోటీలలో అరబింద స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం జరిగిన పోటీలలో అరవింద పాఠశాల విద్యార్థులు షాట్ పుట్ అండర్ -17 లో విజయం సాధించారు. శ్రీనివాస నాయుడు నిజ నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు. అలాగే చదరంగం అండర్-14 లో శ్రీకర్, శుభకర్ లు నియోజకవర్గ స్థాయిలో మొదటి, రెండవ స్థానాలు, 400 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. జయరాజు నియోజక వర్గ స్థాయిలో మూడవ స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ వాణి రాధాకృష్ణ అభినందించారు.



# మీర్జాపేట లో సిసి రోడ్డును ముంచేసిన మురుగు



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 24):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్చత హి సేవ అంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అధికారులు మాత్రం స్వచ్ఛ తహ కార్యక్రమాలకే పరిమితం అవడం వలన గ్రామాలలో స్వచ్చత కరువైన పరిస్థితి కనిపిస్తుంది.వివరాలు ఇలా ఉన్నాయి. తర్లుపాడు మండలం మీర్జా పేట గ్రామంలో గల బస్టాండ్ బ్రహ్మంగారి గుడి వద్దకు వెళ్లే దారి లో మురుగు నీరును తలపిస్తూ అధ్వానంగా దుర్వాసన వెదజల్లుతూ ఆ నీటిపై కీటకాలు ముసురుతూ రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తూ ఆ మార్గంలో మురుగు నీటిపై బాటసారులు నడుస్తూ పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆ రోడ్డులో ఇరువైపులా కాలువలు పూడి మురుగు నీరు పోలేని దుస్థితి నెలకొంది.మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో ప్రజలు విష జ్వరాల భారిన పడే పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఎన్నిసార్లు పంచాయితీ కార్యదర్శి దుష్టికి తీసుకెళ్లినప్పటికి నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు అంటున్నారు. పూడికలు తీపించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## డా.నూకసాని కి అభినందలు తెలిపిన

# టిడిపి నాయకులు నక్క శీను



అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 24): ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రకాశం జిల్లా ముద్దుబిడ్డ డా.నూకసాని బాలాజీ కి టిడిపి జిల్లా నాయకులు నక్క శీను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)